యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి

అద్భుత సృష్టి శ్రీవల్లి మిరప రకం



6 లో



# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 30 | డిసెంబర్ | 2024 | పేజీలు : 18




# మైలారం సున్నపు... గుహలకు దారేది

- బాహ్య ప్రపంచానికి తెలిసి పదేళ్లు
- వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్న పర్యాటకులు
- కనీస రహదారి లేక పర్యాటకుల నిరుత్సాహం
- ప్రకృతి రమణీయతను వీక్షించలేని పరిస్థితి
- మూసుకుపోతున్న సున్నపు గుహల మార్గం
- పర్యాటక పటంలో స్థానం దక్కిన ఫలితం శూన్యం
- మంత్రుల రాకతో చిగురించిన ఆశలు
- పదేళ్లుగా మరుగునపడ్డ సున్నపు గుహల చరిత్ర
- టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హడావుడి
- పలుమార్లు టూరిజం అధికారుల పర్యటనలు
- రహదారి ఏర్పాటు చేయాలని మైలారం గ్రామస్తుల విజ్ఞప్తి
- సున్నపు గుహల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం రూరల్ డిసెంబర్ 29 మేజర్ న్యూస్: రాష్ట్రంలోనే ఎంతో అరుదైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం మైలారం గుహలకు దారేదని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఎంతో ప్రాచుర్యం పొంది సహజ సిద్ధంగా ఏర్పడ్డ సున్నపు గుహల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మైలారం సున్నపు గుహల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మైలారం గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ప్రకృతి ఒడిలో సహజ సిద్ధంగా ఏర్పడిన సున్నపు గుహలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన కళాఖండాలుగా దర్శనమిస్తాయి. పై భాగం గుట్టను తలపిస్తుండగా లోపలికి వెళ్లేందుకు చిన్న దారి కనిపిస్తుంది లోపలికి వెళ్తున్న కొద్ది అద్భుత కళాఖండాలు మైమరిపించే విధంగా దర్శనమిస్తాయి. ఇదిలా మిగతా 2లో..



## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

ఈ స్పందన నోటీసు వరకేనా..!

అక్రమ నిర్మాణాల పై కొరడా ఝుళిపించిన మునిసిపల్ అధికారులు



5 లో



## పులి అడుగుల తో గ్రామాలలో అలజడి


మూడు రోజులగా భయం గుప్పెట్లో రైతులు

వ్యవసాయ పనులకు దూరంగా రైతులు, రైతు కూలీలు

అధికారులు పులి జాడ త్వరగా తెలుసుకోండి మాజీ ఎమ్మెల్యే పెద్ది

2 లో

## మీరిచ్చిన మాటే కదా సీఎం సార్..




- అమలు పరచండి...ఆదు కోండి
- ఏళ్ల గడుస్తున్నా పర్మినెంట్ ఊసెత్తని ప్రభుత్వాలు
- గతంలో బీఆర్ఎస్,నేడు కాంగ్రెస్
- పదేళ్ల మాజీ సీఎం కెసిఆర్ పట్టించుకోలేదు
- టీ తాగే లోపల పరిష్కారమన్నారు
- మాటిస్తే వెనుతీయరని నమ్మకం
- ఏడాదిగా ఎదురు చూస్తున్నాం
- రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించండి
- సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల వెతలు




8 లో

# మైలారం సున్నపు... గుహలకు దారేది




మొదటి పేజీ తరువాయి..

ఉండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారి అప్పటి తెలంగాణ తొలి శాసనసభపతి సిరికొండ మధుసూదనా చారి అధికారులతో కలిసి సున్నపు గుహలను పరిశీలించారు. గుహల్లో సహజసిద్ధంగా ఏర్పడ్డ కలఖండాలను చూసి అధికారులతో మాట్లాడి పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలుమార్లు అధికారుల బృందం కూడా సున్నపు గుహలను సందర్శించారు. రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసి పర్యాటకులకు అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లు పూర్తయిన ఇప్పటివరకు సున్నపు గుహల అభివృద్ధికి మోక్షం కలగలేదు. ఆగస్టు 20 న





భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మంత్రులు జూపల్లికృష్ణారావు, సీతక్కలు గణపురం మండలంలోని మైలారం సున్నపు గుహలను సందర్శించాలని ప్రయత్నం చేశారు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో గుహలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. పలు సందర్భాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రామప్ప కోటగుళ్లు, పాండవుల గుట్టలతో సహా మైలారం సున్నపు గుహలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీ కూడా ఇచ్చారు. మైలారం గ్రామం నుండి కనీసం రహదారి ఏర్పాటు చేసినా గుహ లోపలికి వెళ్లకుండా బయట నుండి ప్రకృతి అందాలను పర్యాటకులు ఆస్వాదించే అవకాశం ఉండేది. ఇదిలా ఉండగా గుహ లోపలికి వెళ్లే ఒకే ఒక్క దారి రోజులు గడుస్తున్న కొద్దీ మూసుకుపోతుంది. లక్నవరం, రామప్ప కోటగుళ్ళను సందర్శించిన పర్యాటకులు సున్నపు గుహలను సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు. మైలారం జాతీయ రహదారి నుండి




రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిరాశతో వెను తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పర్యాటకశాఖ సున్నపు గుహలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యాటకులు వీక్షించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మైలారం గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.









## సోమవారం జరిగే ప్రజావాణి రద్దు

### కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే



వరంగల్ ప్రతినిధి డిసెంబర్29 మేజర్ న్యూస్ (సూర్య): డిసెంబర్ 30వ తేదీన (సోమవారం)న జిడ బ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యా లయంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని పరిపా లన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆమె ప్రకటన లో కోరారు.

## పులి అడుగుల తో గ్రామాలలో అలజడి

నర్సంపేట, డిసెంబర్ 29,మేజర్ న్యూస్ ( సూర్య): మూడు రోజులు గా అదిగో పులి. ఇదిగో పులి. మా ఊరిలో పులి అడుగులు ,అంటే మా ఊరిలో పులి అడుగులు అంటూ ప్రజలు భయపడుతున్నారు. విషయం తెలుసుకొని పులులు సంచరిస్తున్న నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి, నర్సంపేట రూరల్ , ఖానాపూర్ మండలాలలో వివిధ గ్రామాలలోనీ గ్రామస్తులతో మాట్లాడి ధైర్యం చెప్పిన పెద్ది సుదర్శన్ రెడ్డి. పులుల సంచారంపై స్పష్టమైన సమాచారంతో ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా అధికారులకు సూచించిన పెద్ది సుదర్శన్ రెడ్డి.నర్సంపేట నియోజకవర్గం లోని గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం మరియు నల్లబెల్లి మండలాలలో వివిధ గ్రామాలలో కన్నరావుపేట రుద్రగూడెం కొండయ్య పల్లి నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట జంగలపల్లి తండా ఇప్పల తండా గ్రామాలలో , ఖానపుర్ మండలంలో,డబ్బిర్ పేట,కీర్యతండ గ్రామాలలో పులి సంచారిస్తున్నాట్టుగా ఫారెస్ట్ అధికారులు పులుల అడుగులను గుర్తించి, నిర్ధారించారు. పులుల సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి బయటకు వెళ్లలేక రైతులు రైతు కూలీలు ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారు, గ్రామల పొలిమేరలలో పరిసర ప్రాంతాలలో పులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు తమ యొక్క పశువులకు మరియు



వారి యొక్క ప్రాణాలకు ముప్పు ఉన్నట్లుగా బయపడుతున్నారు. స్థానిక నాయకులతో కలిసి నేడు పులులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రాగూడెం, పెద్దతండ మరియు పలిగేనా బొడులో తిరుగుతూ, గ్రామ ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు .అనంతరం ఊఖ్డ మరియు ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి,గూగుల్ మ్యాప్,డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సూచించారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం

## కుంటపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



గీసుగొండ(సంగెం) డిసెంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య): ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన ఆరు గ్యారంటీలో భాగంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు జున్న రాజు తెలిపారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో గ్రామంలో గత 13 రోజులుగా ఆరో,ఏడో వార్డు యాదవ వాడ,లక్క మారివాడలో గ్రామ అధికారి మహమ్మద్ వాజిద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పెంతల ప్రతాప్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జున్న రాజు,మల్లు రౌతు, వరదరాజు,గ్రామ నాయకులు జున్న రమేష్,జున్న రాజ్ కుమార్,కావట్టి రాజు, పులిపాటి మధు,కత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్ : మద్యానికి బానిసై ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం ముక్కునూరు పాలెం గ్రామానికి చెందిన మడమి కోసయ్య (31)సం మద్యం తాగి ఎందుకు భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు కుటుంబ సభ్యులు గమనించి రాత్రి వెంకటాపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమ. ద్యంలో మృతి చెందాడు తమ్ముడు మడవి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.

## తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్



గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గా మండలం లోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన కక్కెర్ల శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర గౌడ సంఘం అధ్య క్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఏకగ్రీవంగా నియమిం చారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లో నియామకపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన వారి సమస్యల పరిష్కారం కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ,సర్దార్ గౌతులచ్చన్నగౌడ్ ఆశ యాలకు అనుగుణంగా నడుచుకుని అభివృద్ధికి కృషి చేస్తానని సంఘ అధ్య క్షుడు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఎంపికను హర్షిస్తూ పలువురు స్నేహితులు, సహచరులు ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

# భక్తి ముసుగులో దాడులు సరికాదు



**దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య**

**ప్రధానోపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్ళు మొక్కియడం సరికాదు**

**ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలి**

**ఆదివాసీ తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు**

గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): భక్తి ముసుగులో విద్యా బుద్దులు నేర్పే ఉపాద్యాయులపై దాడులు సరికాదని, దళిత ప్రధానోపాధ్యాయుడు కంబలి రాములు పై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నట్లు ఆదివాసీ(బిర్దు-గోండు)తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు పై మతోన్మాద వ్యక్తులు భక్తి ముసుగు వేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని, ఆదివాసీ(బిర్దు-గోండు)'తోటి'సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ రాములుకు మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భక్తి ఇంటికి పరిమితం కావాలని,బడి వరకు రాకూడదని,ఉపాధ్యాయుడిని అవమానపరచడం హేయమైన చర్య అని అన్నారు.ఇలాంటి సంఘటనలను వదిలేస్తే ప్రతి ఉపాధ్యాయుడికి ఇలాంటివే ఎదురవుతాయని అన్నారు.మత పెద్దలు వారి మత అనుచరులకు విచక్షణ కలిగించాలని,లేదంటె సమాజానికి హిందుమతం చులకన అవుతుందన్నారు.విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూడ విశ్వాసాలకు బానిసగా మారి,శిరస్సు వంచడం, పాదాలకు నమస్కరించడం వంటి పనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం,దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం, కుట్రపూరితంగా,ప్రణాళికబద్ధంగా చేసిన భౌతిక,మానసిక దాడిగానే పరిగనించాలని,విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,లేకుండా హిందుత్వ సంఘాలు,స్వాములు అనే వాళ్ళు ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని ,కొట్టడం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని,భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేఖమని అన్నారు.పాఠశాలలు శాస్త్రీయ భావనలను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో,సమాజంలో, శాస్త్రీయ భావనలని,ఆలోచన విధానాన్ని ప్రోది చేసేందుకే ఉంటాయని,మూఢ విశ్వాసాలకు, అందులో చోటు ఉండకూడదని,ఈ దిశగా ప్రభుత్వం కదిలేలా బహుజన సమాజం ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులకు పని చేసే చోట్ల భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాటి ఉపాధ్యాయులు, బహుజన సమాజం, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి సంఘాలు ఈ సంఘటనను ఖండించి బాధితుని పక్షంలో నిలబడాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, విద్యాధికారి వెంటనే స్పందించి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, పోలీసులు సుమోటోగా స్వీకరించి అల్లరి మూకలను అరెస్ట్ చేయాలని, భవిష్యత్ లో ఇలాంటి చర్యలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకుని మతోన్మాద అల్లరి మూకలను అరెస్టు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ (బిర్దు- గోండు) 'తోటి' సేవా సంఘం అధ్యక్షులు గుర్రం రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని ఎలుకుర్తి (హ)గ్రామానికి చెందిన గొర్రె యాదగిరి, ఐలోని భద్రయ్య,అక్కెళ్లి స్వామి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలకు ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి 5వేల చొప్పున 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు పంపించగా అల్లం మర్రెడ్డి,వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యం లో మృతుల కుటుంబాలకు అందచేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో తోట కమలాకర్,తుప్పరి ఉదయ్,బొడిగె శోభన్ బాబు,గుడిపెల్లి ఇంద్ర సేనారెడ్డి,శిరిశె శ్యాం సుందర్, తిప్పారపు రవిందర్,కంచి కర్ణా సాగర్, బోయిని స్వామి,వాడికారి కొమురయ్య, డేగల రాజు,భీమగాని శ్రీనివాస్, రక్కిరెడ్డి తిరుపతి రెడ్డి,దూపటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు అమ్మి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 29 (మేజర్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె ఇరవై రోజులకు చేరుకుంది. ఆదివారం రోజు సమ్మెలో భాగంగా వినూత్నంగా పండ్లు అమ్మి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని, ఆలస్యమైతే ఆలోపు పేస్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే జరగకపోతే జీవితంలో పండ్లు అమ్ముకుని బ్రతుకే పరిస్థితే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రాజేశ్వరి, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, స్పెషల్ ఆఫీసర్లు జయవసంత లక్ష్మి, భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి,అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు



గీసుగొండ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దస్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంగళ్ తండాలో కేలోత్ రాజు సరళ వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,నియోజకవర్గం కన్వీనర్ ముల్క ప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఆరకట్ల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, ఆకుల వెంకన్న, గట్ల బిక్షపతి, తుమ్మలపల్లి శంకర్రావు, నాయకోటి మోహన్, చొక్కామ్ శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాసరావు, ఉట్ల రసూదా రెడ్డి, కోట శివ ,కేలోత్ రమేష్, బాదావత్ రమేష్ నాయక్, జల్లెల శివకుమార్ ఉన్నారు.


# మేడిపల్లి టోల్ గేట్ లో వసతులు ఏవీ

## సౌకర్యాలు లేకుండానే అనుమతులు

## ముడుపుల కోసమేనా అధికారుల మౌనం

## నిత్యం వాహనదారులతో గొడవలు

కాటారం డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన టోల్ గేట్ హైవే 353 సి పై కనీస సౌకర్యాలు లేకుండా టోల్ గేట్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టోల్ గేట్ ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ






నియమ నిబంధన ప్రకారం కచ్చితంగా వాహనదారులకు మరుగుదొడ్లు, త్రాగునీరు,పార్కింగ్, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలి. కానీ వసతులు లేకుండానే నేషనల్ హైవే అధికారులు అనుమతులు ఇవ్వడంతో నిత్యం వాహనదారులు టోల్ గేట్ సిబ్బందితో గొడవలు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి టోల్ గేట్ వద్ద వాహనదారుల కోసం బాత్ రూమ్స్, తాగునీరు, పార్కింగ్ సౌకర్యం కల్పించాలని నిబంధన ఉన్నప్పటికీ నేషనల్ హైవే అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి సౌకర్యాలు లేకుండానే గత మూడు నెలల నుండి టోల్ వసూలు చేస్తున్నారు. నేషనల్ హైవే అధికారులు కళ్ళు లేని కబోదిగా వ్యవహరించడంతో వసతులపై ప్రశ్నిస్తే సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారు. రోడ్డు చూస్తే ఎడ్లబండ్ల గాడాలు నిత్యం టోల్ గేట్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ టోల్ వసూలు చేయడం మాత్రం ఆగడం లేదు. సుందరంగా నిర్మించిన టోల్ గేట్ వద్ద ఇతర రాష్ట్రాల చెందిన సిబ్బందిని పెట్టి నాన్న హంగామా సృష్టిస్తున్నారు. నేషనల్ హైవే 353 సి రహదారి నుండి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, చతిస్గడ్ రాష్ట్రాల నుండి వాహనాలు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తున్నాయి. కాటారం, మహదేవ్పూర్, మహా ముత్తారం, మల్హార్, పలిమెల మండలాల చెందిన ప్రజలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే టోల్గేట్ వసూళ్లు పెను భారంగా మారిందని పేర్కొంటున్నారు. మేడిపల్లి సమీప గ్రామాల ప్రజలు టోల్ గేట్ పన్నులు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాటారం మండల ప్రజలకు టోల్ గేట్ వసూళ్ళ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు.

నిత్యం 353 సి రహదారిపై వెళ్లే వాహనదారులు నిర్వహణ లోపం కారణంగా తరచు గొడవలు పడుతున్న దృశ్యం వెలుగులోకి వచ్చింది. అయినా కూడా మారని సదారు కాంట్రాక్టర్ , నేషనల్ హైవే అధికారుల పై పలువురు వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీస వసతులు లేకుండా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికే తీరని లోటు

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి డిసెంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ 10 ఏళ్ల పాటు దేశానికి ప్రధానిగా పనిచేశారని, అంతకుముందు ఆర్బిఐ గవర్నర్గా వ్యవహరించారని అన్నారు. ప్రధానిగా పివి నరసింహారావు లో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. 2004, 2014 వరకు ప్రధాన మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేశారని ఇందులో వారు 29లో మూడు కోట్ల మంది చిన్న సన్నకారు రైతులకు 72 వేల కోట్ల రుణమాఫీ చేయడం కూడా జరిగిందన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, లిబరైజేషన్ ప్రైవేట్ డైజేషన్, గ్లోబలైజేషన్ దేశాన్ని బలోపేతం చేశాయని అన్నారు. సమాచారాకు విద్యకు ఆహార భద్రత చట్టాలను నేరుగా న్యూక్లియర్ డీల్ అయిన ప్రవేశపెట్టినయే అన్నారు. ఆయన సంస్కరణ వల్లనే దేశం ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు. దేశాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘన కీర్తి కలిగిన ఏకైక ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారిని అన్నారు ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు.

# ప్రతి ఇంట జ్యోతుల వెలుగులో పడిపూజ



## శరుణ కోరిన వారి వెంట ఉండు అయ్యప్ప

## మాల వేసుకో మాల మహిమ తెలుసుకో

## నర్సంపేట 15 వార్డు లో ఘనంగా పడి పూజ

నర్సంపేట, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక నర్సంపేట పట్టణం యందు 15వ వార్డు లో మంచోజు కళ్యాణ రాముడు వసంత దంపతుల స్వగృహం యందు శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి పడిపూజ నిర్వహించిన దేవాలయ అర్చకుడు దేవిష్ మిశ్ర,గురుస్వామి బోట్ల నాగరాజు స్వామి.పూజ నిర్వహణ యందు ముఖ్య అతిథులుగా స్థానిక నర్సంపేట శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా పాల్గొనరు.పుష్పాలతో అలంకరణ ప్రియుడుగా అయ్యప్పస్వామి ని అలంకరించగా మాలదార స్వాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శరణఘోష కీర్తనలతో పడిపూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా భారతదేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని భావిస్తూ ప్రతి ఇంట ధర్మాన్ని కాపాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పడిపూజలు ఘనంగా జరగాలని మానవుడివై పుట్టి మాహిషినే వధించావు లోకాన్ని కాపాడిన శ్రీధర్మశాస్త్ర అనే



పాటతో స్వాములందరినీ ఉత్తేజపరిచారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ అద్యక్షుడు సైఫా సురేష్, మకరంద్,శ్రీ హర్షిని, గందే సంజీవరావు ,శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు ,మల్యాల రాజు బంజారా పల్లి చెంచరావు ఆలయ గురుస్వాములు అర్చకులు భజన మండలి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో హనుమకొండ విజయభేరి

## బ్యాడ్మింటన్ లో 6స్వర్ణాలు

## హ్యాండ్ బాల్ విజేత ఉమ్మడి వరంగల్

హనుమకొండ, డిసెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీలో హనుమకొండ కు ఆరు స్వర్ణాలు సాధించి విజయభేరి మ్రోగించారు. హనుమకొండ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో బాలికల అండర్ 19 విభాగంలో ఎం.కీర్తి (హనుమకొండ) స్వర్ణం కైవసం చేసుకోగా, ఏ. బాల మన్విత రెడ్డి (రంగారెడ్డి) రజతం, కే నయనిక రెడ్డి(సూర్యాపేట) కాంస్య పతకం సాధించారు. బాలుర విభాగంలో కె.అఖిల్ రావ్ (హనుమకొండ) స్వర్ణం సాధించగా, అబ్దుల్ రజాక్ బేగ్ (హైదరాబాద్) రజతం, అలీ సిద్ధిక్ (వరంగల్) కాంస్యం సాధించారు. బాలికల డబుల్స్ విభాగంలో ఎం పూజిత, నిఖితారావు (హనుమకొండ), నేత్ర సాల్ల, ఆకుల శ్రావ్య (మేడ్చల్ మల్కాజ్గిరి), జి అన్వి రెడ్డి, కేనైనిక రెడ్డి (సూర్యాపేట) బాలురలో అఖిల్ రావు ,ఎం అజయ్ కార్తిక్ (హనుమకొండ), సిహెచ్ వినయ్ సహస్ర రెడ్డి (రంగారెడ్డి),ఎం .మోహన్ కృష్ణ, కే .పార్థసారథి ( భద్రాద్రి కొత్తగూడెం),మిక్స్ డ్ డబుల్స్ లో ఎం అజయ్ కార్తిక్, ఎం కీర్తి (హనుమకొండ) సిహెచ్ వినయ్, జీ సంజన (రంగారెడ్డి),ఎం అనురాగ్, శర్మ అనురాధ సింధు (హైదరాబాద్) లు వరుస స్థానాల్లో నిలిచారు.

**అండర్– 15 విభాగంలో..**

బాలికల సింగిల్స్ లో అవినీ విక్రమ్ గోవింద్ (రంగారెడ్డి), భూక్య రిత్విక శ్రీ భద్రాద్రి (కొత్తగూడెం), శ్రీ దేవిక ఆదిత్య (మేడ్చల్ మల్కాజ్గిరి) బాలుర సింగిల్స్ లో పుప్పాల క్రిషవ్(హైదరాబాద్) చిన్మయి వాంకడే (రంగారెడ్డి) బి అక్షత్ రెడ్డి ( మేడ్చల్ మల్కాజ్గిరి) బాలికల డబుల్స్ లో హర్షిత పృథ్వి పి. అన్య (మేడ్చల్ మల్కాజ్గిరి), లిల్లీ గ్రేస్, తేజస్విని (నల్గొండ) సిహెచ్ కశ్యపి, పి. గాయత్రి (రంగారెడ్డి) బాలుర డబుల్స్ లో ఎస్ అక్షయ్ కుమార్, శ్రీ చైతన్ శౌర్య (హనుమకొండ),చరణ్, విజయ్ బ్రహ్మిత్( మేడ్చల్ మల్కాజ్గిరి) చిన్మయి




వంఖడే ,రామ్ ప్రతీత్ (రంగారెడ్డి) మిక్స్ డ్ డబుల్ స్లో బి అక్షత్ రెడ్డి శ్రీదేవిక ఆదిశ్య(మేడ్చల్ మల్కాజ్గిరి),పి. అక్షిత్ రెడ్డి ,జి .చందన (నల్గొండ), ఎన్. రోహిత్ కుమార్, భూక్య రిత్విక శ్రీ (భద్రాద్రి కొత్తగూడెం)లు వరుసగా స్వర్ణ ,రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

**హ్యాండ్ బాల్ విజేత వరంగల్ ...**

బాలుర హ్యాండ్ బాల్ విభాగంలో ఉమ్మడి వరంగల్ జట్టు బాలికలలో అదిలాబాద్ జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. బాలికలలో వరంగల్ రజతం, రంగారెడ్డి కాంస్యపతకాలు గెలుచుకోగా, బాలురలు మహబూబ్నగర్ రజతం, కరీంనగర్ లు కాంస్య పతకాలు సాధించాయి.

**సెపక్ తక్రాలో..**

హైదరాబాద్ జట్టు పురుషులు ,మహిళల సెపక్ తక్రా లో స్వర్ణ పతకాలు సాధించాయి. మహిళల లో కామారెడ్డి రజతం నిజామాబాద్ కాంస్య పతకాలు సాధించాయి. పురుషులలో రంగారెడ్డి రజతం, అసిఫాబాద్ కాస్య పతకం సాధించాయి.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చాణక్య



వరంగల్ , డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు. ఆదివారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ, తదితర ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆన్లైన్ లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసు కున్నారు. తప్పులు లేకుండా ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలని, సర్వే యాప్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు. సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్, శహజాది బేగం, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలి

### జాంబ భవనం నిర్మాణం చేపట్టాలి

### ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ




వరంగల్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య , జిల్లాల సభ్యుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని , జాంబ భవన నిర్మాణం చేపట్టాలని ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ అన్నారు. ఆదివారం మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ కార్యవర్గ సమావేశం గుంటూరులో నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు చిలుమరి శ్రీనివాస్ మాదిగ , దేవరపల్లి బిక్షా, చిలుమరి శ్రీనివాస్ మాదిగ , మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ మాట్లాడారు. సమావేశంలో జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ, ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ, ఎంఈఎఫ్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ఆకునూరి మురళీ మాదిగ, తోట శ్రీనివాస్ మాదిగలు పాల్గొన్నారు.



## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

### ఈ స్పందన నోటీసు వరకేనా

### అక్రమ నిర్మాణాలు పై మునిసిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు


సూర్య
27 Dec 2024 - Page 6
30 ఫీట్స్ దారి లేదు-5 ఫీట్స్ సెట్ బ్యాక్ లేదు

నర్సంపేట, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ఎట్టకేలకు నర్సంపేట పట్టణంలోని అక్రమ నిర్మాణాలు పై మునిసిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. ఇటీవల ' సూర్య 'లో '30 ఫీట్స్ దారి,15 ఫీట్స్ సెట్ బ్యాక్ 'కథనం వెలువడటంతో కూడా పలు రాజకీయ పార్టీలు అక్రమ నిర్మాణాలు జోలికి మాత్రం ఎందుకు వెళ్లరు అని మునిసిపల్ అధికారులపై ఒత్తిడి చేశారు.ఈ విషయమై కలెక్టర్ మునిసిపల్ అధికారులతో అక్రమ నిర్మాణాలు ఉపేక్షించ వద్దు అని వాటిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. దీనితో ఈరోజు మునిపిల్ సిబ్బందితో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి స్వయంగా దగ్గర ఉండి అనుమతి లేకుండా చేస్తున్నా నిర్మాణాలను గుర్తించి యజమానులకు నోటీసులు ఇచ్చారు. అలాగే అనుమతులు లేకుండా వేసిన వెంచర్ల లోని రోడ్లను డోజర్లతో దున్నించి, ప్లాట్లకు వేసిన హద్దు రాళ్లను తీసేశారు.నోటీసుల తో సరి పెట్టకుండా చర్యలు కూడా తీసుకుంటే బాగుంటది అని ప్రజలు అనుకుంటున్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన సహోద్యోగులు



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్కు చెందిన కానిస్టేబుల్ బండారి కిరణ్ గత నెల నవంబర్ 6వ తేదీన గుండెపోటు తో ఆకస్మికంగా మరణించాడు. గత దశాబ్ద కాలంగా తమతో కలిసి పనిచేసి తమకు శాశ్వతంగా దూరమైన తమ సహోద్యోగి కిర్ప ఉన్న అభిమానంతో అతని కుటుంబానికి తమ వంతు సహకారాన్ని అందించాలనే అలోచనతో 2012 బ్యాచ్కు చెందిన కానిస్టేబుళ్ళు ఆరువై వేల రూపాయలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ భార్య విషాలికి అందజేశారు. ఈ సందర్భంగా అకస్మికంగా మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



## విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**సీఎం కప్ క్రీడాకారులకు టీషర్ట్ ల పంపిణీ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 29 మేజర్ న్యూస్: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈ ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా నుండి సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పలువురు క్రీడాకారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన టీషర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా రేపటి నుండి హైదరాబాద్ లో జరగనున్న క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపొంది మన జిల్లాకు మన నియోజకవర్గానికి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘుగౌడ్ పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం

# యువత పని చేయాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలానుసారం యువత ముందుండాలి**

**నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సాహంతో పని చేయాలి**

**పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

**మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో**

**పరిచయ కార్యక్రమం**

గీసుగొండ(సంగెం)డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన యువత ఉత్సవంతో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మా దాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నూతనంగా పరిచయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస శ్రీధర్ హాజరై మాట్లాడారు.ముందుగా ఎన్నికైన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యువత, అన్ని గ్రామాల యూత్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనవ్రతం పాటించారు. అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిని,మండల అధ్యక్షుడిని, కమిటీ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గం లో అన్ని పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిందన్నారు.గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పందికొక్కుల్లా తిని రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను,ప్రజలపై జరిగిన దౌర్జన్యాలను యువత ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు. పది సంవత్సరాలు భూ కబ్జాలను, వనరులను దోచుకున్న దొంగల గుట్టు రట్టు చేసి అవినీతి బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని గడపగడపకు తీసుకుపోయే బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇక నుండి గ్రామాల్లో యువతను బలపేతం చేస్తానని అన్నారు. యువత ప్రతి ప్రతి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, మండల ఉపాధ్యక్షులు మందాటి అనిల్ రెడ్డి,,ప్రధాన కార్యదర్శి భరత్, కార్యదర్శి సన్నీ శ్రీకరుడు సీనియర్ నాయకులు శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ,దామరప్పుల వీరేష్, జిల్లా నాయకులు మర్రి క్రాంతి, గీసుకొండ వైస్ ప్రెసిడెంట్ మండల నరేష్, రాజు,రఘు,కార్తీక్, కత్తి నరేష్ మరియు వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అద్భుత సృష్టి శ్రీవల్లి మిరప రకం

వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ (29) వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామంలో భూక్య సారయ్య పొలంలో వేసిన యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అద్భుత సృష్టి ఎర్ర బంగారం శ్రీవల్లి అనే మిరపరకం అద్భుతంగా కంపెనీ ప్రతినిధి అనిల్ ఈ నూతన అద్భుత వంగడాన్ని రైతులందరికి ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేసి రైతులందరికీ చూపించాలని రైతు సారయ్యను కోరడంతో రైతు ఒప్పుకోవడం రైతు ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది ,ఈ రైతు ప్రదక్షణ క్షేత్రానికి సుమారుగా 25 గ్రామాల నుండి 400 మంది రైతులకు పైగా మిరప ప్రదక్షణ క్షేత్రానికి వచ్చి రావడంతో పాటు ఒకే మాట శ్రీవల్లి అద్భుతం ఎకరానికి ఇప్పుడున్న క్రాప్ ప్రకారం 35 కింటన్న నుండి 40 కింటాలు దాటేలా ఉందని రైతులందరూ అనడం జరిగింది, ఇలాంటి మిరప వంగడాన్ని అందించిన యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సబ్ డీలర్ బిక్షపతి ,తో పాటు వరంగల్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్తికేయ సీడ్స్ యజమాని కొట్టం కుమార్ రెడ్డి, అనుముల హరికృష్ణ రెడ్డి, ఆధ్వర్యంలో మిరప తోట ప్రదక్షణ



క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అనిల్, రవి, వివేక్, కమలాకర్ ,తదితరులు పాల్గొన్నారు,





# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



## ముప్పై ఆరు వసంతాల కలయిక

టేకుమట్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించు కున్నారు. ఆత్మీయ కార్యక్రమంలో భాగంగా ముందుగా. చదువుల తల్లి సరస్వతీ దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే పలువురు పూర్వ విద్యార్థులు మృతి చెందడంతో వారి ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెరవే ర్చుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థికి ఏమైనా కష్టం వచ్చినా ఆదుకుంటామని, ఎవరు ఎలాంటి అధైర్యానికి గురి కావద్దని, ఒకరికొకరం చేదోడువాదోడుగా ఉంటామని , కష్టకాలంలో ఉన్న ప్రతి వ్యక్తిని ఆదుకోవడం కోసం తమ వంతు ఆర్థిక సాయం అందిస్తామని వారు హామీ ఇచ్చారు . తమ తమ ఇండ్లలో ఏమైనా శుభ కార్యక్రమాలు జరిగిన అందరం కలుసుకోవాలని, శుభకార్యాలు, అశుభ కార్యాలు ఏవైనా ఉంటే స్నేహితులందరూ షేర్ చేసు కోవడానికి కలిసికట్టుగా ఉందామని వారు అన్నారు . పూర్వంలో విద్యాబ ుద్ధులు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్యూర్ ఫైర్ మిషన్ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పులి తిరుప



తి రెడ్డి, ఉపాధ్యాయులు సర్వర్, వెంకటేశ్వరావు, ఈశ్వర ప్రసాద్, కృష్ణమూ ర్తి, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, సురేందర్, రాంచందర్ గౌడ్, మల్లయ్య, సురేందర్, మాజీ సర్పంచ్ ఏనుగు లచ్చిరెడ్డి, పూర్వ విద్యార్థులు డాక్టర్ రఘునందన్, నిండిగొండ వెంకటస్వామి, నేరెళ్ల తిరుపతి గౌడ్ , సుమీరా దేవి, రమాదేవి, శారద, రమాదేవి, కౌసల్య, విజయనిర్మల , కరుణ, పద్మ, వనమాల లక్ష్మి, రవీంద్ర చారి,, బొజ్జపల్లి రాజు, మల్లయ్య, రాజేశం, రాజేందర్, రవీందర్, సత్యనారాయణ, యాకూబ్ అలీ, రామ్ రెడ్డి, మొగిలి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూతురి పుట్టిన రోజు వేడుకకు హాజరైన జంగా రాఘవరెడ్డి




కాజీపేట డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట మండలం లోని మడికొండ గ్రామ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లూమోస్ కూతురి మొదటి పుట్టినరోజు సందర్భంగా మడికొండలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మొదటి పుట్టినరోజు కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఆయిల్ షాట్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరై లూమేష్ కూతురుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేస్తూ నిండు నూరేళ్ల జీవితంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా భాగస్వా మ్యం కావాలని నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తొట్ల రాజు యా దవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు జంగా రాఘవరెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న గణపురం విద్యార్థి




గణపురం రూరల్, డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 సైక్లింగ్ పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో గణపురం మోడల్ పాఠశాల విద్యార్థి పసునూటి అభిరామ్ ఆదివారం పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. తుక్కుగూడలోని మహేశ్వరంలో అండర్ 16 విభాగంలో 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.ఈనెల సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.

# ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ నియామకం

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 29 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను నియమించారు. ఆదివారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గౌడ భవన్ లో నిర్వహించిన సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను ఎన్నుకున్నారు. జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ సంఘం అభివృద్ధి కోసం ఎంతగానో జిల్లాలో శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, చేతులమీదుగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నాపై ఎంతో నమ్మకంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు ఈ సందర్భంగా శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గౌడ సంఘం జాతి కోసం, గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమిచ్చి పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టడుతున్న గౌడ జాతి అభివృద్ధికి తోడ్పడుతారని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో, మల్లంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో ములుగు జిల్లా అధ్యక్షునిగా అవకాశం






కల్పించిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గోపిగాని వసంత కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ములుగు గౌడ సంఘం జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తెలంగాణ ఆదర్శ కిరణము ఎడిటర్ ఫౌండర్ తాటి సుదర్శన్ గౌడ్, రాష్ట్ర ఎంసీ నెంబర్ తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తిని వెంకటేశం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# టికెఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదలైన కబడ్డీ ప్రీమియర్ లీగ్

## పాల్గొన్న వరంగల్ ఇంటెలిజెన్స్ బ్యూరో




వర్ధన్నపేట డిసెంబర్29(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని డాంబస్కో స్కూల్ లో టికెఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు కబడ్డీ ప్రీమియర్ లీగ్ కబడ్డీ ఆటలను ఫౌండేషన్ సిఇఓ బి.అనిల్ ఆధ్వర్యం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటెలిజెన్స్ బ్యూరో శ్రీనివాస్ మరియు ములుగు జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు అనంతరం బ్యూరో శ్రీనివాస్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆటలు దోహదపడుతాయి అని తెలిపారు ఆటలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు ప్రీమియంలో గెలుపు పొందిన క్రీడాకారులను హైదరాబాద్ లోని జాతీయ స్థాయిలో జరిగే కబడ్డీ ప్రీమియర్ లీగ్ కు పంపించడం జరుగుతుంది అని కబడ్డీ ప్రీమియర్ నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ క్రీడాకారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మీరిచ్చిన మాటే కదా సీఎం సార్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రాథమిక విద్యను ఉన్నత విద్యకు మధ్య పిల్లలందరికీ ఉచిత నిర్భంద విద్యని ప్రాథమిక హక్కుగా చేస్తూ భారత రాజ్యాంగం 86వ సవరణ చేసింది.అందులో భాగంగానే నిర్ణీత కాల పరిధిలో విద్య అందించటమే లక్ష్యంగా సర్వ శిక్షా అభియాన్ కార్యక్రమాన్ని 2000-2001లో ప్రారంభించింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు వెచ్చిస్తున్నాయి.అనుకున్నదే తడవుగా రాత పరీక్ష ద్వారా సర్వశిక్ష అభియాన్ బోధన సిబ్బందిని కాంట్రాక్టు పద్దతిన ఎంపిక చేశారు.అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహించే భోదన,బోధనేతర సిబ్బంది నిర్ణిత జీత భత్యాలతో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు.

### అర్హతలున్న ప్రయోజనం శూన్యం..!

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్ష ఎదుర్కొని మెరిట్,రోస్టర్,రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం పొందారు.ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల ప్రకారం నియమకాలు జరిపారు.వీరి నియామకం నుంచి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ ఇంక్రిమెంట్ లేక పోవడంతో పాటు మినిమం టైం స్కేల్ అమలు కాకపోవడం గమనార్హం.ఏళ్ల తరబడి ప్రభుత్వాల వివక్షకు గురవుతూ.. పెరిగిన ధరలకు చాలీచాలని జీతాలతో కాలం వెలదీస్తున్న పరిస్థితి. క్రమబద్ధీకరణకు అర్హతలు ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది.

### ప్రభుత్వాల నిర్లక్ష్యం..

గత ప్రభుత్వం పదేళ్ల పట్టించుకోలేదు.ఏడాది క్రితం వరంగల్ ఏకశిలా పార్క్ వద్ద 30 రోజులుగా ధర్నా చేస్తున్న సమయంలో పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి కీలక హామీ ఇవ్వడం జరిగింది.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై మండిపడ్డారు.టీ తాగే లోపల పరిష్కారమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ఆడ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపుతానని ధైర్యాన్నిచ్చారు.అయితే కాంగ్రెస్






వస్తే బతుకులు బాగుపడుతాయని ఆశించిన విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏడాదిగా నిరాశే మిగిలింది.24 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు.దాదాపు 19 వేల కుటుంబాలు రోడ్డున పడ్డారు.ఇప్పటికైనా తమ వెతలు తీరుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

### విద్యాశాఖలో విలీనం.. ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి
### - టీఎస్ యుటిఎఫ్ కేజీబీవీ,యుఆర్ఎస్ రాష్ట్ర కోశాధికారి ఎం.మంజుల



తెలంగాణ ప్రభుత్వ విద్య శాఖలో విలీనం చేసి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.అంత వరకు సుప్రీంకోర్టు సూచించిన విధంగా సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలి.ఉద్యోగ విరమణ ప్రయోజనాలు అమలు చేయాలి.ప్రతి ఉద్యోగికి రూ.15 లక్షలు జీవిత బీమా,రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలి.

### అన్నింట మేటిగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం
### - కురవి కేజీబీవీ ప్రత్యేక అధికారి సరస్వతి



కేజీబీవీ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను తమ పిల్లలుగా భావించి విద్య, క్రమశిక్షణ,క్రీడలు,సామాజిక స్పృహ అన్నింట మేటిగా తీర్చిదిద్దుతున్నాం.ఉత్తమ ఫలితాలు అందిస్తున్నాం.హాలిడే,నైట్ డ్యూటీలు, అరకొర క్యాజువల్ లీవ్స్,నిర్ణిత జీత భత్యాలతో విధులు నిర్వర్తిస్తున్నాం. విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలి.సీఎం రేవంత్ రెడ్డి సార్ మీరిచ్చిన మాటను అమలుపరిచి వెలుగులు నింపగలరు.

### ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం
### - డోర్నకల్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని మున్ని

ఏండ్ల తరబడి అరకొర జీతాలతో కాలం వెలదీస్తున్నాం.కుటుంబాలను వదిలి (రాత్రింబగుళ్లు) అధిక సమయం పాఠశాలల్లోనే గడుపుతున్నాం.తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలి. ఏడాది క్రితం ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ధైర్యాన్నిచ్చారు.సమస్య పరిష్కరిస్తానని కీలక హామీ ఇచ్చారు.విద్యాశాఖలో విలీనం చేసి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం.క్రమబద్ధీకరించేంత వరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి. మాటిస్తే వెనతీయరని నమ్మకం.. మీరిచ్చిన మాటే కదా.. ఏడాదిగా ఎదురుచూస్తున్నాం

### - తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం మానుకోట జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న



గత ఏడాది సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని అప్పటి కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి సందర్శించి క్రమబద్ధీకరణకు కీలక హామీ ఇచ్చారు.టీ తాగే లోపల పరిష్కారమన్నారు.నాటి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సమస్య పరిష్కరించి ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపుతానని మాటిచ్చారు. తమరు మాటిస్తే వెనుతీయరని రాష్ట్రవ్యాప్తంగా నమ్మకం ఉంది.ఏడాదిగా ఎదురు చూస్తున్నాం. మీరిచ్చిన మాటే కదా సీఎం రేవంత్ రెడ్డి సార్ అమలుపరిచి ఆదుకోవాలి.

# పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుంది

### పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుంది
### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ , డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: పెన్షనర్ల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని,ప్రజా ప్రభుత్వం వాటిని పరిష్కరి స్తుందని హన్మకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హన్మకొండ లోని ఎస్.ఎస్. వి. ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్. జి. పి. ఎ. టి) హన్మకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 2025 డైరి ఆవిష్కరించి పదహారు మంది పెన్షనర్లను సన్మానించి మాట్లాడారు.కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఎస్ జి పి ఎ టి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యం. వి నరసింగరావు మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించి నాలుగు విడతల కరువు భత్యం సత్వరం మంజూరు చేసి నగదు చెల్లింపు చేయాలని, హెల్త్ కార్డులు ద్వారా నగదురహిత వైద్యం అందించాలని, రెండవ పి ఆర్ సి తక్షణం ప్రకటించాలని, పాత పెన్షను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.




పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ సత్వరం చెల్లించాలని, మెడికల్ రీ అంబర్స్మెంట్ బకాయిలు సత్వరం చెల్లించాలని తాము




కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఖజానా శాఖ అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు అన్వర్ హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, ఎస్ జిపిఎటి రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరాస్వామి, రామమనోహర్, ఆర్థిక కార్యదర్శి శ్రీనివాస్, సుధీర్ బాబు, పరిశపుల్లయ్య, సారంగపాణి, సారయ్య, రత్నాకర్, తుమ్మవీరయ్య, భూపతిరెడ్డి, రామయ్య, సమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

**పిఆర్టీయు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

**సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి పిఆర్టీయు టీఎస్**

**సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలి**

**హన్మకొండ, వరంగల్ జిల్లాల అన్ ఎయిడెడ్ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్**



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని పిఆర్టీయు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ కాంటెస్టెడ్ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా పాఠశాల విద్యాశాఖ లో బడుగు బలహీన వర్గాలు చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, వారి సంక్షేమం కోసం వారు విద్యాశాఖలో విలీనం అయ్యే విధంగా రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటి టీపీసీసీ అధ్యక్షుని హోదాలో మీ సమస్యల పరిష్కారానికి మీకు ఇచ్చిన మాట ప్రకారం మీ సమస్యలు పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. మేము కూడా విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను విలీనం చేయడానికి పలుమార్లు అభ్యర్థిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వీలైనంత క్షణకాలంలో మీ సమస్యలు పరిష్కరించాలని మీరు విద్యాశాఖలో విలీనం అయ్యే విధంగా ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రావాలని ఆకాంక్షించారు. హర్షవర్ధన్ రెడ్డి వెంట హన్మకొండ, వరంగల్ జిల్లాల పిఆర్టీయు తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు బాధ్యులందరూ పాల్గొన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి పిఆర్టీయు టీఎస్ ధర్మసాగర్, వర్ధన్నపేట,వేలేరు మండలాల కార్యవర్గ సభ్యులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని తెలుపుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు పలికారు.సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలి-హన్మకొండ, వరంగల్ జిల్లాల అన్ ఎయిడెడ్ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్ హన్మకొండ, వరంగల్ జిల్లాల అన్ ఎయిడెడ్ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు వి జనార్ధన్, ఏం సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె వల్ల పనులు నిలిచిపోయాయని వారి డిమాండ్లను ప్రభుత్వం తాత్సర్యం చేయకుండా వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైందని వారి సమ్మె వల్ల పాఠశాల విద్యాశాఖలో జరిగే పనులు నిలిచిపోయాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని తెలిపారు. సమ్మెకు హాడుప్స, వడుప్సాల పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాడుప్స, వడుప్సాల రెండు జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.





# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం

**క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్**

వర్ధన్నపేట,29డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బండౌతపురం గ్రామ మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని బండౌతపురం గ్రామంలో బండౌతపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,స్నేహా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ దాతలు కాసు భాగ్యలక్ష్మి లక్ష్మణ్,పానుగోటి దయాకర్ రావు, జగదీశ్వర్ రావు, రాఘవరావు,బత్తిని దశరథం, ఒజ్జల బిక్షపతి,చెంగల సంతోష్, టోర్నమెంట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.





# విజయం సాధించిన ఇరుజట్లకు బహుమతులు అందజేసిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



పరకాల, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మోతే ప్రశాంత్ జ్ఞాపకార్థం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన ఇరుజట్లకు బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బహుమతులు అందజేశారు. నెల రోజుల పాటు ఉత్కంఠ గా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో యాక్ గ్రానైట్స్ మరియు అన్నం వాడ మధ్యలో జరిగిన ఉత్కంఠ మ్యాచ్ లో అన్నం వాడ రన్నర్ ఆఫ్ గా యాక్ గ్రానైట్ టీం లు గెలుపొందాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పగడాల కాళీ ప్రసాద్ హాజరై బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా విజయం సాధించిన ఇరుజట్లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఉపాధ్యక్షులు గట్టు వేణు, ప్రధాన కార్యదర్శి గట్టి కొప్పుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సదానందం ,పరకాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, గీసుగొండ మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రం ,జిల్లా కార్యదర్శి కూతురు రాజు, ఎంబడి రాజశేఖర్, చుక్కం శ్రీనివాస్ పెద్దాపూర్ గ్రామ ఉపసర్పంచి వనమాల సుధాకర్ జాతర డైరెక్టర్ రాయరాకుల శంకర్, బూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి , మాదిరెడ్డి సురేందర్, జనసేన గ్రామ అధ్యక్షులు చీకటి దిలీప్ , సీనియర్ క్రీడాకారులు ముంద్రాదిరామ్ వనపర్తి శ్రీధర్, పెంతాల రవి, సీనియర్ నాయకులు మోతే ప్రభాకర్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బత్తిని వంశీ ,జిల్లపెల్లి నరేష్ ,బత్తిని రాజశేఖర్ , కక్కెరలో అరవింద్ , బోర్ అఖిల్ , శెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ఆర్థిక సహాయం అందజేసిన ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న**

వర్ధన్నపేట,29డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): మృతురాలి కుటుంబాన్ని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పరామర్శించారు. వర్ధన్నపేట మండలం లోని ల్యాబర్తి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు చిదుముల్ల అనీఫ్ మాతృమూర్తి చిదుముల్ల బుచ్చమ్మ మరణించగా ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిమల్లు,గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్,మాజీ ఎంపిటిసి నిరంజన్,నరసింహ చారి, ల్యాబర్తి కాంగ్రెస్ నాయకులు సంకినేని గంగరాజు,బత్తిని (చిన్న) రాజబాబు ,కోయేటి కుమార్, చిదుముల్ల నాగరాజు, ముళ్ళపెల్లి నాగరాజు,చిదుముల్ల ఉప్పలయ్య,మారెపల్లి రఘు,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

పరకాల, డిసెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వా ములతోనిర్వహించిన అయ్యప్పస్వామి వారి మహా పడిపూజ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరిపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉండాలని వేడుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలతో కలిసి అక్కడే స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.







# సీఎస్ఐ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం





పరకాల, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భవన నిర్మాణ కార్మి కులకు మెరుగైన వైద్యము అందించడానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారము ఆదివారం పరకాల మున్సిపాలిటీ లోని ఒకటో వార్డు సీఎస్ఐ కాలనీలో సిఎస్ఐ మిషన్ హై స్కూల్ లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ తెలిపారు. సిఎస్ఐ కాలనీలో 500 మంది లేబర్ కార్డు హోల్డర్స్ ని గుర్తించి లేబర్ కార్డు ఉన్న ప్రతి సభ్యునికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వ్యాధి ని గుర్తించి కార్పొరేట్ హాస్టిటల్స్ కి పంపించి వైద్య సేవలు అందించే విధంగా చర్య లు తీసుకోవడం జరిగిందని స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ తెలిపారు. కార్యక్రమంలో టెక్నిషియన్ పైండ్ల రాజు, మోరే ఈశ్వర్ , లేబర్ కార్డు హోల్డర్స్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా అంచూరి యుగంధర్

### సర్పంచ్ ఎన్నికలను తలపించిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

జఫర్ గడ్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలుగ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల స్థాయి లో జరిగినవిఆదివారం స్థానిక వైశ్య సంఘం హాలులో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇట్టి ఎన్నికలు జరిగినవి.మొత్తం 199ఓట్లు ఉండగా,అధ్యక్ష పదవి కోసం అంచూరి యుగందర్ , బజ్జూరి మణి కాంత్ ఇరువురు పో టీపడడం జరిగింది. వీరిరువురు హోరా హోరీగా ప్రచారం సైతం చేసుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ ఎన్నికలలో మొత్తం .176 ఓట్లు పోలయ్యాయి. అంచులు యుగంధర్ కు 89 బజ్జూరు మనకాంత్ కు 87 ఓట్లు పోలు అయినట్లు ఎన్నికల అధికారి మాధవి శెట్టి





వరూధిని తెలిపారు దీంతో రెండు ఓట్లతో అంచూరి యుగంధర్ గెలుపొందడం జరిగిందని వారు ప్రకటించారు ఎన్నికల ప్రెసిడెంట్ మాదంశెట్టి వరూధిని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల అధికారులు గన్ను నర్సింలు బెజగం బిక్షపతి గంగిశెట్టి అనూజ, జిల్లా యూత్ అద్యక్షులు గజ్జి సంతోష్ కుమార్ , గందే లిరిల్ కుమార్, గంద సోమన్న. శ్రవణ్ కుమార్. పడకంటి రవీందర్, సరభు అంజనేయులు,మశెట్టి వేణుగోపాల్, బెజాగం లక్ష్మి నారాయణ,మరియు ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జాఫర్గడ్ మండల్ ఎలక్షన్ చేశారు

# గంటా పరామర్శ



పరకాల, డిసెంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ బీఆర్ఎస్ మహిళ నాయకురాలు అల్లం సుమలత తండ్రి అల్లం దుర్గయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంటా కళావతి , ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతిలు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వసంత,రాణి, షాహిన్,సౌందర్య తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### వర్దన్నపేట ఎస్ఐ మెరుగు రాజు




వర్ధన్నపేట,29డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిదంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వర్దన్నపేట ఎస్ఐ మెరుగు రాజు సూచించారు. ఆదివారం వర్దన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్ లైన్ మోసాల గురించి,మోసపూరిత ఫోన్ సంభాషణ, మెసేజుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మోసపోయినట్లు నిర్ధారణ జరిగితే 1930 నెంబర్ కు సమాచారం ఇచ్చి మోసాన్ని తెలియపరచాలన్నారు.అదేవిధంగా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు ఎలాంటి సమాచారాన్ని అయినా చేరవేయవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల దుమ్ముతో ఇబ్బంది పడుతున్న మహాదేవపూర్ వాసులు

### నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు



మహాదేవపూర్ డిసెంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల నుండి నిత్యం వందలాది ఇసుక లారీలు మహాదేవపూర్ మండల కేంద్రం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న క్రమంలో ప్రధాన రహదారిపై దుమ్ము, ధూళితో పాదాచారులు, వాహనదారులు, వ్యాపార సముదాయకులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని సూర్య దినపత్రికకు పలువురు గ్రామస్తులు తెలిపారు.ఈ దుమ్ము, ధూళి వల్ల లారీ వెనకాల వెళుతున్న ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ప్రమాదాలకు గురయ్యారని గ్రామస్తులు తెలిపారు.ప్రతిరోజు కరెంటు సబ్ స్టేషన్ నుండి పెట్రోల్ పంపు వరకు టిఏస్ఎండిసి అధికారులు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని కొట్టి దుమ్ము ,ధూళి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా టి జి ఎం డి సి, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి ట్యాంకర్ తో రోడ్డుపై నీటిని కొట్టించి దుమ్మును నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాత కక్షలతో మహిళ పై దాడి

### వారిపై కేసు నమోదు.. ఎస్ఐ సందీప్ కుమార్

రేగొండ,డిసెంబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):మండలంలో పాత కక్షలు మనసులో పెట్టుకొని మహిళ పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన రేగొండ మండలం పొనగండ్ల గ్రామంలో జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. పొనగండ్ల గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ బి ని పాత కక్షలు మనసులో పెట్టుకుని ఆమె సోదరులు మహ్మద్ అంకుష్, మహ్మద్ షబ్బీర్ లు దుర్భాషలడుతూ,తన చరవాణిని ధ్వంసం చేసి దాడికి పాల్పడ్డారు. బాధితురాలు మహ్మద్ సర్వర్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు.

## విద్యుదాఘాతానికి గురై గిరిజన రైతు మృతి



మంగపేటజ్ డిశంబర్ 29, సూర్య(మేజర్ న్యూస్): విద్యుదాఘాతానికి గురై గిరిజన రైతు మృతి చెందిన ఘటన ములుగు జిల్లా మంగపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు మరియు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన జవ్వాజి రామకృష్ణ(35) ఆదివారం ఉదయం తన పంట పొలంలోకి త్రీ మోటర్ కు అగ్రికల్చర్ కనెక్షన్ ఇచ్చేందుకు ట్రాన్సఫర్ వద్దకు వెళ్లగా ఎల్టీ లైనుకు వైరు తగిలించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. మృతుడికి భార్య పుష్పలత, ఇద్దరు పిల్లలున్నారు. రామకృష్ణ మృతిలో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని ఎక్స్రేషియా అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పురుగుమందు తాగి బాలిక మృతి



వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన కంపెల్లి సంజన (13) బాలిక మతిస్థిమితం లేక ఈనెల 7వ తేదీన పురుగు మందు తాగింది. వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స నిర్వహించడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉండటం తో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు వెంకటాపురం ఎస్సైకే. తిరుపతిరావు మీడియాకు తెలిపారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### 26 సంవత్సరాలు తర్వాత కలిసిన చిన్ననాటి స్నేహితులు

రాయపర్తి, డిసెంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 పదవ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలు చల్లుతూ స్టేజి పైకి ఆహ్వానించారు.26 సంవత్సరాల తరువాత కలిసిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు ఆనాటి గురువులు బిల్లా విజయ లక్ష్మి, పాకనాటి రఘునందన్ రెడ్డి, కొయ్యడ వాసంతి, ఎన్నం రాౌనర్సయ్య,కొల్లూరి డానియల్, పాకాల చంద్రశేఖర రావు లను పూలమాలలు శాలువాలతో సన్మానించి మేమెంటో లలో ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిన్నబోయిన రవి, షేక్ రఫీక్, నాగుబండి స్వాతి, ఉమామహేశ్వరరావు, మాచర్ల ప్రభాకర్, అనపురం రాధిక, మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్, స్వాతి, చందన, ఫిరోజ్ ఖాన్, శంకరాచారి, జేరిపోతుల యాకయ్య, మమత, మహబూబీ, అంకయ్య, గారె కర్ణాకర్, గారె వెంకన్న,ఉపేందర్ చారి,ఉల్లెంగుల ప్రభాకర్, యాకుబ్ పాషా, మహేందర్, శ్రీనివాస్, విష్ణు, సురేష్, రవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపల్ అధికారుల వింత పోకడ!

ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ ఆస్తిని కూలగొట్టి పర్మిషన్ ఇస్తున్న అధికారులు

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

ఆందోళనలకు సిద్ధపడుతున్న ప్రజాసంఘాలు

కలెక్టర్ కు ఫిర్యాదు చేసే యోచనలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్

నిరాహార దీక్షలకు సైతం ప్రజాసంఘాలు సిద్ధపడుతున్నట్లు సమాచారం




వర్ధన్నపేట.డిసెంబర్29(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట మున్సిపాలిటీలో గమ్మత్తైన వ్యవహారం సాగుతోంది. అక్కడి మున్సిపల్ అధికారుల తీరే సెపరేట్ గా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా ప్రయివేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వింతైన పనికి శ్రీకారం చుట్టారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై నిర్మించిన డివైడర్ ను ప్రయివేటు వ్యక్తుల కోసం అక్రమంగా తొలగించడం బహిరంగ రహస్యంగా మారింది. వర్ధన్నపేట నియోజకవర్గం నూతనంగా మున్సిపాలిటీ అయిన తర్వాత రహదారుల విస్తరణ సుందరీకరణలో భాగంగా సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో సెంటర్ లైటింగ్, డివైడర్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు.అయితే కొంతమంది వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ప్రయివేటు కట్టడాల కోసం జాతీయ రహదారిలో నిర్మించిన సుమారు 500 మీటర్ల రూ. 50 లక్షల విలువగల డివైడర్లను ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రే తొలగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు అక్కడ తొలగించబడిన డివైడర్ నే సాక్ష్యంగా నిలుస్తోందనేది గమనార్హం. ఇట్టి విషయంలో ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి డివైడర్ ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతామన్నారు.మరోవైపు గత రెండు రోజుల కిందటే ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇట్టి దుశ్చర్యపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇక చిలికిచిలికి గాలివానలాగా ఇట్టి డివైడర్ తొలగింపు వ్యవహారం దహనంలా వ్యాపిస్తోంది.ప్రజాసంఘాలు సైతం జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు దృష్టి తీసుకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. వర్ధన్నపేట మున్సిపల్ అధికారుల తీరుపై సమగ్రమైన విచారణ చేస్తే అసలు బండారం బయటపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### రిలే నిరాహారదీక్షలకు సిద్ధపడుతున్న ప్రజాసంఘాలు..?

ఇట్టి వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యం లో రిలే నిరాహారదీక్షలు చేయడానికి ప్రణాళికలు సాగుతున్నట్లు సమాచారం. యధేచ్ఛగా మున్సిపల్ అధికారులు ప్రయివేటు కట్టడానికి ప్రభుత్వ ఆస్తి ధ్వం సం అయినప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం అవు తోంది. వర్ధన్నపేట మున్సిపల్ అధికారుల కనుసన్నల్లోనే డివైడర్ ధ్వంసం అయినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇది వర్ధన్నపేట అభివృద్ధికి విరుద్ధమని పేర్కొంటున్నారు. డివైడర్ ధ్వంసం పట్ల సమగ్రమైన విచారణ చేపట్టాలని, మున్సిపల్ అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐక్యంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది

## ఇటికాల మధుసూదన్ రావు కాంస్య విగ్రహాన్ని ఎన్ఐటి గేట్ ముందు వెంటనే ప్రతిష్టించాలి : ఎన్ ఐ టి ఉద్యోగులు



కాజీపేట డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ వ్యవస్థాపకులు, మాజీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు ఇటికాల మధుసూదన్ రావు 60వ వర్ధంతి సందర్భంగా ఎన్ఐటి మెయిన్ గేట్ ముందు ఎన్ఐటి ఉద్యోగులు, ప్రజా సంఘాలు, అంబేద్కర్ రిస్టులు ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల మధుసూదన్ రావు చిత్రపటానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ మాజీ డీన్, ప్రొఫెసర్ పి రవికుమార్ మరియు ఎన్ఐటి అల్యూమిని వరంగల్ ఛాంబర్స్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ వారి చిత్రపటానికి పూలమాల వేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ ఐ టి మాజీ డీన్, ప్రొఫెసర్ పి రవికుమార్ మాట్లాడుతూ గతంలో (ఆర్ ఇ సి) రీజినబుల్ ఇంజనీరింగ్ కాలేజ్ (నేటి ఎన్.ఐ.టి) స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి ఇటికాల మధుసూదన్ రావు. కాబట్టి, మధుసూదన్ రావు కాంస్య విగ్రహాన్ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ ముఖద్వారం ముందు ప్రతిష్టించాలని, అందుకోసం ఎన్ఐటి వరంగల్ లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేయాలని ప్రొఫెసర్ రవికుమార్ పిలుపునిచ్చారు. చంద్రగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ వెనుకబాటుతనాన్ని ఆ రోజుల్లోనే గుర్తించి, వరంగల్ కు ఆర్ ఇ సి (రీజనబుల్ ఇంజనీరింగ్ కాలేజ్) కేఎంసి (కాకతీయ మెడికల్ కాలేజ్) మొదలగు విద్యాసంస్థల ఏర్పాటుకు కృషిచేసిన ఇటికాల మధుసూదన్ రావు పేరును ఆడిటోరియంకు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. టెక్నికల్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ సుంకరి వేణుగోపాల్ మాట్లాడుతూ ఇటికాల మధుసూదన్ రావు నిజాయితీ కలిగిన ప్రజా ప్రతినిధి అని, తన మాటతో వరంగల్ కు రీజనబుల్ ఇంజనీరింగ్ కాలేజ్ ని స్థాపించడానికి అప్పటి భారత దేశ ప్రధాని జవహర్లాల్ నెహ్రూను తీసుకువచ్చి ఇక్కడ శంకుస్థాపన చేయించడం జరిగింది. మధుసూదన్ రావు సేవలను భావితరాలకు అందించే విధంగా ఆయన కాంస్య విగ్రహాన్ని వెంటనే నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మైనం సంజీవ మాట్లాడుతూ ఇటికాల మధుసూదన్ రావు జీవితాంతం ఆదర్శవంతమైన జీవితాన్ని జీవించడం జరిగిందని, స్వతంత్రం కోసం పోరాటం, రజాకారులకు వ్యతిరేక పోరాటం, వరంగల్ అభివృద్ధికై విద్యావైద్య రంగాల్లో కృషి చేశాడని, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పోచంపాడు ప్రాజెక్టు అనుమతి, ఎస్సీఎస్టీ వర్గాల అభ్యున్నతికై కృషి, ఆజాంజాహి మిల్లు కార్మికుల అధ్యక్షులు, ఇలాంటి మరెన్నో సేవలను అందించారని, ఆయన జీవితాన్ని ఎన్ఐటి విద్యార్థులకు పరిచయ కార్యక్రమంగా కాంస్య విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాసులు, బి యాకూబ్, బొట్టు శ్రీనివాసు, రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం సెక్రటరీ సింగారపు రవి, రెడ్డిమల్ల వీరస్వామి, ఆర్టీసీ రవీందర్, తాళ్ల పోచయ్య, కొలిపాక కరుణాకర్, మల్లేశం గౌడ్, ప్రమోద్, బి లాల్, తారా, ఎన్ కుమార్, కార్తీక్, శారద, మునిగాల రవి, బి జస్వంత్, చంద్రనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేయు బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక



### రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి
### 2028 ఎన్నికల్లో బీసీనే సీఎం చేద్దాం
### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య). కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజ్ అధ్యక్షతన ఆదివారం కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు వివక్ష చూపిస్తున్నాయని అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కూడా బీసీల లెక్కలు తేల్చాలని అనేక మంది బీసీ నాయకులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. జనాభా లెక్కలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కక అన్యాయానికి గురవుతున్నారు అని అన్నారు. బీసీల జనాభా 60% ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ రంగాల్లో 27% రిజర్వేషన్ మాత్రమే అమలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని వాపోయారు. రాష్ట్రంలో ఇప్పుడు చేస్తున్న బీసీల కులగణన తర్వాత వెంటనే ఏలాంటి అభ్యంతరాలు లేకుండా స్థానిక సంస్థలో 42% రిజర్వేషన్ ఇచ్చి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. 60 శాతం ఉన్న బీసీలు సంఘటితమైతే మన న్యాయమైన డిమాండ్లు సాధించుకోవచ్చని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మన రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. అన్ని పార్టీలు అగ్రవర్ణాల చేతిలోనే ఉన్నాయని అందుకే రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాలేకపోతున్నాడని వాపోయారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా బీసీల పార్టీ స్థాపించి, 2028 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రానికి బీసీనే ముఖ్యమంత్రి చేసే విధంగా గ్రామస్థాయి నుండి బీసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తదనంతరం బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ గా అరేగంటి నాగరాజు, అధ్యక్షులుగా సుమన్ రాజ్ , ప్రధాన కార్యదర్శిగా జి.భీమన్న , కోశాధికారిగా రవితేజ, ఉపాధ్యక్షులుగా రతన్, కే గణేష్ , అజయ్ సింగ్ , సహాయ కార్యదర్శిగా కే సాంబరాజు, రాఘవేందర్ , ఆర్గనైజ్ సెక్రటరీగా ఎస్ గణేష్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా హర్షవర్ధన్ ను ఎన్నుకున్నారు. బీసీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులుగా కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘము హన్మకొండ జిల్లా అధ్యక్షులు మడిశెట్టి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్, రీసర్చ్ స్కాలర్స్ శృంగారపు విష్ణు, పాషా , అభిరామ్, రాజ్ కుమార్, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



### అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్
### ప్రధాన కార్యదర్శిగా కాముని కుమారస్వామి
### కోశాధికారిగా బొద్దుల సురేందర్

కేసముద్రం,డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన సంఘ సభ్యుల సమావేశంలో సంఘం జిల్లా,రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. పద్మశాలి సంఘం కేసముద్రం మండల అధ్యక్షులుగా దాసరిశ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిగా కాముని కుమారస్వామి,కోశాధి కారిగా బొద్దుల సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ,ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, కోశాధికారి పెండెం రమేష్, కేసముద్రం పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, యువజన అధ్యక్షుడు చలమల్ల కిరణ్, ప్రకాష్ ,సమ్మయ్య, వూరుగొండ శ్రీరాములు, రాజేష్,కుమార్ ,జనార్ధన్, రాజేష్, ఉపేందర్ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ కార్యవర్గ సమావేశం




### వరంగల్ జిల్లా ఇంఛార్జి పల్లె ఉదయ్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్29 మేజర్ న్యూస్ (సూర్య)మాదిగ ఉద్యోగుల సమైక్య కార్యవర్గ సమావేశంను గుంటూరులో నిర్వహించిన సమావేశం లో వరంగల్ జిల్లా ఇంఛార్జి పల్లె ఉదయ్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం ను జాతీయ అధ్యక్షులు చిలుమరి శ్రీనివాస్ మాదిగ, సభాధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ,మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ మాట్లాడుతూ జిల్లా నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అలాగే జాంబ భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. జాంబ భవన నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి,పట్టుదలతో ముందుకు పోవాలని తెలిపారు. ఈ సమావేశ మద్దతుగా ఎమ్ ఈ ఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ,ఎమ్ ఈ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ,హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ఆకునూరి మురళీ మాదిగ,తోట శ్రీనివాస్ మాదిగ,వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కేసముద్రం,డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):అభ్యుదయ కూరగాయలు,పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సహకార సంఘం కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరంలో రైతు కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలి,పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శాగంటి శ్రీనివాస్, కోశాధికారి ఎలగలబోయిన అనిల్ కుమార్,గౌరవ సలహా దారులు మార్తినేని పాపారావు,డైరెక్టర్స్ ఎలుక రామ్ రెడ్డి,ఆకుల సుధాకర్, పోలేపల్లి యాకుబ్ రెడ్డి,బొగ్గుల యాలాద్రి, కొల్లూరి శ్రీనివాస్, రడం శ్రీనివాస్, కమటం శ్రీధర్,జనిగల అనిల్ కుమార్,బొడ్డు బిక్షం, గంట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పైన కళాజాత



### నర్సంపేట టిఎస్ఎస్ టీం

నర్సంపేట,డిసెంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పౌర సంబంధాల గోదాముల దగ్గర పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన పరచడానికి కళాజాత నిర్వహించిన నెల్లుట్ల సుమన్ టి ఎస్ ఎస్ టీం. నర్సంపేటలోని హమాలి కార్మికులందరికీ దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు వాటి నివారణ పైన పాటల ద్వారా తెలియజేసిన తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు . ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ,చలికాలంలో ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు మరియు దోమ కాటు వల్ల వచ్చే విష జ్వరాల గురించి వివరించి అందరు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హమాలిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సునీల్ , పడిదం రాజేందర్, యోచన, గాదేపాక బాబు ,బరిగల రవీందర్ మరియు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## గోవింద నామాలతో వెంకటేశ్వర స్వామి నగర సంకీర్తన



నెల్లికుదురు (తొర్రూరు)డిసెంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోవికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం దేవస్థానంలోఆలయ అర్చకులుఆరుట్ల శ్రీకాంతాచార్యులపేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,తొర్రూరు పట్టణ వీధుల్లో స్వామివారి చిత్రపటంతోభజనలు కోలాటాలతో గాంధీ సెంటర్,అన్నారం సెంటర్,శివాలయం నుండిహరిపిరాల సెంటర్ వీధులగుండా స్వామివారికి నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవికాస తరంగిణి చిప్ కోఆర్డినేటర్ కందూరు గీతరెడ్డి,వికాస తరంగిణి సభ్యులు,స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా బండారు వెంకటరమణ

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాద్ కాచిగూడ అభినంద్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన స్థానిక సంస్థల లో 42% బీసీలకు అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రసంగించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన బండారు వెంకటరమణ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు నీల వెంకటేష్ కి, ఉపాధ్యక్షులు టి మురళీధర్ కి, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



బొడ్డుపల్లి ఉపేంద్రం కి, రాష్ట్ర కమిటీ సభ్యులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ .... రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర జనాభాల్లో బీసీల సంఖ్య ఎక్కువ ఉన్నందున సర్పంచులుగా, మున్సిపాలిటీ చైర్మన్గా కార్పొరేటర్లుగా, అన్ని అన్ని రంగాలలో బీసీలను అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులను చేయించడానికి, మనకు రావాల్సిన 42% రిజర్వేషన్ ని రాజకీయంగా సాధించడం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి నేటికీ పూర్తి కాలం పనిచేస్తూ మన బీసీల ఐక్యత కోసం కృషి చేస్తానని వారు తెలియజేశారు. అనంతరం నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లిదండ్రుల పేరుతో ఫౌండేషన్ ని ప్రారంభించడం అభినందనీయం

**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్**

**తల్లిదండ్రుల రుణంతీర్చుకోవడానికి ఫౌండేషన్ పేరుతో సేవలందిస్తాం -గుగులోతు జగన్**





నెల్లికుదురుడిసెంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) తల్లిదండ్రుల పేరుతో ఫౌండేషన్ ని ప్రారంభించి, ఎంతోమందికిసేవలు అందించడానికి ముందుకు రావడంఅభినందనీయవిషయమనిమహబూబాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు.ఆదివారం మండలంలోని రత్తిరాంతండాకి చెందినస్వర్గీయ గుగులోతు లక్ష్మణ్ కౌసల్య ల కుమారుడు గూగులోతు జగన్ జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరుతో ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి,తను పుట్టి పెరిగిన గ్రామానికే కాకుండా మండలానికి,ఉమ్మడి జిల్లా ప్రజలకు కూడా సామాజిక అభివృద్ధి,విద్య, ఉచిత వైద్య సదుపాయాలుఅందించడానికి ఫౌండేషన్ ని ప్రారంభించి,ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా మహబూబాబాద్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ మురళీధర్ హాజరై మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటుగాగ్రామ అభివృద్ధికి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలోవార్షిక పరీక్షలలో మొదటి ఐదు ర్యాంకులు సాధించినవారికి ప్రతిభా పురస్కారాలతోపాటుగాఇతరసహాయసహకారాలు అందిస్తానని ఫౌండేషన్ వ్యవస్థాపకులు జగన్ తెలిపారు.ఫౌండేషన్ చేపట్టే అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలకుప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఏఎస్ఐ గుంటుక యాకన్న,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చైల్డ్ లైన్ ఫౌండేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాడాక్టర్ పందిరి అంజయ్య,స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ ఎం జివిన్ ఆర్ ఈ జి ఎస్ గవర్నమెంట్ తెలంగాణ కృష్ణమూర్తి,గంగాధర్ రావు,స్థానికప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సొసైటీ వైస్ చైర్మన్ గుగులోతు టాన్సింగ్,గుగులోతు శ్యాంసుందర్,గుగులోతు జాదు నాయక్,రఘు,సోమన్న,రాజేష్,భాస్కర్,వీరన్న,వెంకన్న,ఆశాలు,ఎఎన్ఎంలు,అంగన్వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# పదేళ్లుగా ప్రభుత్వ క్లబ్ పై చోద్యం చూస్తున్న అధికారులు




**సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి**

**ఇందిరా సెంటర్లోని స్థల వేలం**

**కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు క్లబ్ పై స్పందించాలి బి అజయ్ సారథి రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 2 ఎకరాల లోగల 50 కోట్లు విలువచేసే ప్రభుత్వ క్లబ్ పై మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మరియు బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు కలెక్టర్ కి వినతులు చేయడం విడ్డూరంగా ఉందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి తెలిపారు, గత పదిలు మీ ప్రభుత్వం ఉంది కదా అప్పుడు మీరు ఎటుపోయారని ప్రశ్నించారు, 2015 నుండి ప్రభుత్వ క్లబ్ ను మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని సిపిఐ కౌన్సిలర్లు మరియు సిపిఐ శ్రేణులు పోరాటం చేసింది ప్రజలందరికీ తెలుసని అన్నారు, ఇప్పుడు ప్రభుత్వ క్లబ్ పై మీరు మాట్లాడడమే అంటే హాస్యాస్పదంగా ఉన్నదని దుయ్యబట్టారు, ముఖ్యంగా ఇందిరా సెంటర్లో గల కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలం వేలం వేసింది మీ ప్రభుత్వమే కదా అని అన్నారు అప్పుడు వేలం వేయకుండా ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకోవాలని మున్సిపాలిటీలో ప్రజాక్షేత్రంలో ఉద్యమం చేసింది నాటినేటి సిపిఐ కౌన్సిలర్లు మరియు సిపిఐ శ్రేణులే కదా అన్నారు, నాడు ఓసీ క్లబ్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నించింది నాటి మీ ప్రభుత్వ పెద్దలే కదా అని అన్నారు, నాడు వీధి వ్యాపారులకు గుంచి దారులకు అండగా ఉండి వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలని సిపిఐ కౌన్సిలర్లు కదా పోరాటం చేసింది అని అప్పుడు ఇదే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఏమీ మాట్లాడలేదే అని అన్నారు, 2015 నుండి ప్రభుత్వ క్లబ్ ను మరియు ఇందిరా సెంటర్ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని పోరాటం చేసింది సిపిఐ అని అన్నారు,, నాడు ఇదే టిఆర్ఎస్ చైర్మన్, కౌన్సిలర్లు నోరు మెదపలేదేమి అని అన్నారు,, ఇప్పుడు వినతులు ఇవ్వడం అంటే బి ఆర్ ఎస్ నేతలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్పారని అన్నారుఓసి క్లబ్ ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకునే వరకు పోరాటం ఆగదని తెలిపారు ఓసి క్లబ్ మరియు ఇందిరా సెంటర్ స్థలం పై కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారుఈ సమావేశంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ నర్రా శ్రావణ్ ఎండి ఫాతిమా కేదాసు రమేష్ మేక వీరన్న ఆబోతు అశోక్ చిరంజీవి వేణు తదితరులు పాల్గొన్నారు

# గురువు శ్రీనివాసాచార్యులుకి నివాళులర్పించిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి డిసెంబర్29 మేజర్ న్యూస్ (సూర్య) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన రిటైర్డ్ టీచర్ చించాపట్టణ గోమఠం శ్రీనివాసాచార్యులు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తో కలిసి వెళ్లి శ్రీనివాసాచార్యులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.కేఎల్ఎన్ రెడ్డి కాలనీ గణేష్ రెసిడెన్సీలోని వారి నివాసానికి చేరుకుని స్వర్గీయ శ్రీనివాసాచార్యులు భౌతికకాయంపై పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు.ఆయన సతీమణి పద్మావతి ని,అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాసాచార్యులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు,ఆయన పెద్దన్న కిషన్,వేం రామచంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి, జనార్దన్ రావు,ఓం ప్రకాష్ తదితరులు భగవంతున్ని ప్రార్థించారు.

# మానుకోట కమ్యూనిస్టు దిగ్గజ నాయకుడు ధర్మన్న





### ధర్మన్న 24 వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి

### బి విజయ సారధి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ బి ధర్మన్న 24వ వర్ధంతి సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ లో ధర్మన్న స్తూపం దగ్గర నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా తొలత ధర్మన్న స్తూపానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ధిరెడ్డి ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న మరియు ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి మరియు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ మానుకోట కమ్యూనిస్టు ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే దిగ్గజ నాయకుడు అమరజీవి బి ధర్మన్న అని కొనియాడారు , ధర్మన్న మానుకోట ప్రాంత ప్రజా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు, మానుకోట ఉద్యమంలో ఆరోజుల్లో ఎన్ని సమస్యలు ఎదురైనా అక్రమ కేసులు నిర్బంధాలు పెట్టిన ఎదురొడ్డి ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ధర్మన్న అని అన్నారు నాడు ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిపించడంలో ధర్మన్న పాత్ర గొప్పదని అన్నారు, వేలాది మందికి భూ పోరాటం ద్వారా ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర




ధర్మన్నది అన్నారు, ధర్మన్న చిన్నతనం నుండే మంచి క్రీడాకారుడుగా అనునిత్యం ప్రజల కోసం తపించే ఉద్యమ నాయకుడిగా ఎదుటివారు కష్టాల్లో ఉంటే సహాయం చేసి గుణాన్ని చిన్ననాటి నుండే అలవర్చుకుని నాటి నుండే ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు, ఈ ప్రాంత ఉద్యమంలో ఏ చెట్టును అడిగిన ఏ గుట్టని అడిగినా ఏ పుట్టనడిగినా 0 ధర్మన్న పేరు వినబడుతుందని అన్నారు ఈ ప్రాంతంలో సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలలో ధర్మన్న పేరు చరిత్రలో లిఖించబడుతుంది అని కొనియాడారు నాడు కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్గా గెలిచి ఆ ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించిన మహా నాయకుడు ధర్మన్న అని కొనియాడారు కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల్లోనే కుటుంబాన్ని చూసుకునే వారని అన్నారు, రానున్న కాలంలో ధర్మన్న స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో మరియు పట్టణంలో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు ముఖ్యంగా వంద సంవత్సరాల గలిగిన సిపిఐ ఉద్యమంలో ధర్మన్న స్థానం ప్రత్యేకమైనదిగా కొనియాడారు ఈ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి పెరుగు కుమార్ రీషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగ చారి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మేక వీరన్న కేదాసు రమేష్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి అజ్మీరా వేణు మాలోతు రవీందర్ కూరాకుల పాల్ మంద శంకర్ తండా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ లో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



**రెవెన్యూ పునర్నిర్మాణంలో భాగస్వాములం అవుదాం**

**రెవెన్యూ వ్యవస్థపై తెలంగాణా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్,టీజీటీఏ అధ్యక్షుడు లచ్చిరెడ్డి**

**గత ప్రభుత్వ విధానాలతో**

**రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్29 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ పునర్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్,తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ లోని ఐశ్వర్య గార్డెన్ లో జరిగిన తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన లచ్చి రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ఏ విధంగా రెవెన్యూ వ్యవస్థ ను ధ్వంసం చేశారు అనే విషయాలను క్లుప్తంగా తెలిపారు.అలాగే రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొన్న అవమానాలను,ఉద్యోగులు ఎలాంటి సర్వీస్ గానీ అర్హతలను తీసుకోకుండ ఇతర శాఖలోకి పంపించడం సరైన నిర్ణయం కాదని అన్నారు.గ్రామ రెవెన్యూ అధికారులు వేరే శాఖలోకి వెళ్ళడం తో గ్రామస్థాయిలో పనిచేసే రెవెన్యూ ఉద్యోగులు లేక మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి వరకు పలు రకాలుగా ఇబ్బందులకు గురైనా విషయాన్ని తెలిపారు.పలు రకాల సమస్యలు తలెత్తినప్పుడు ప్రాథమిక విచారణ చేసే అధికారులు లేకపోవడం విచారకరమైన విషయం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం దిశగా ప్రతి ఒక రెవెన్యూ ఉద్యోగి భాగస్వామి కావాలని లచ్చిరెడ్డి కోరారు.

**టీజీటీఏ స్టేట్ జనరల్ ప్రెసిడెంట్ రమేష్ పాక**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను అమలు చేసే బాధ్యత రెవెన్యూ ఉద్యోగుల మీద ఉందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థ పునర్ నిర్మాణం తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ధరణి మూలంగా సామాన్య రైతు తను కోల్పోయిన భూములను పొందాలంటే కోర్టుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగారని,కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి పట్టాదార్ పాస్ బుక్కులు జారీ చేసే అధికారం తాసిల్దార్ కు, ఆర్ డిఓకు కల్పించడం చాలా శుభ పరిణామమని అన్నారు.

**టీజీటీఏ స్టేట్ జనరల్ సెక్రటరీ ఫూల్ సింగ్ చౌహాన్**

దేశంలోనే పలు రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి తెలంగాణ ప్రజల భౌగోళిక స్వరూపాన్ని బట్టి నూతన రెవెన్యూ చట్టం భూభారతి అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఎలాంటి భూ సమస్య అయినా మండల స్థాయిలో పరిష్కరించుటకు భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఫూల్ సింగ్ చౌహాన్ అన్నారు.

**టీజీటీఏ స్టేట్ ప్రెసిడెంట్ : రాములు**

మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ టిజిఅర్ఎస్ఎ సభ్యత్వ నమోదు యాప్ కార్యక్రమాన్ని లచ్చిరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ప్రారంభించారు. ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ సంక్షేమం కొరకు రెవెన్యూ సమస్యలు పరిష్కారం కొరకు ఆప్ లో సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు.

**టీజీటీఏ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్: మొహ్మద్ ఇక్బాల్**

గతి ప్రభుత్వ హయాంలో వీఆర్ఎలను రెండు వర్గాలుగా విభజించి 60 సంవత్సరాల లోపల ఉన్న వారికి జూనియర్ అసిస్టెంట్ లుగా పోస్టింగ్ లు ఇచ్చారని, 61 సంవత్సరాలు దాటిన వారికి ఇంకా పోస్టులు ఇవ్వకుండా పెండింగ్లో ఉన్నందున వారి సమస్యను సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న 3,797 మంది వీఆర్ఎలకి పోస్టింగ్ లు ఇప్పించాలని టీజీ టిఎ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇక్బాల్ కోరారు.వరంగల్,హనుమకొండ మండలాల నూతన టిజిఅర్ఎస్ఎ కమిటీ ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడిగా ముత్తినేని రంజిత్ కుమార్,జనరల్ సెక్రటరీగా ప్రసాద్, జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి హనుమకొండ జిల్లా టిజిఅర్ఎస్ఎ సెక్రటరీగా రంజిత్ కుమార్,జనరల్ సెక్రటరీగా జి నాగేంద్రప్రసాద్,వరంగల్ జిల్లా అధ్యక్షుడుగా నాగేంద్రప్రసాద్,జనరల్ సెక్రటరీగా కీర్తన్ ఎంపికయ్యారు.

# శ్వేతార్కలో ఘనంగా జరిగిన చండీ హవనం



కాజీపేట డిసెంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో మాసోత్సవ చండీ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వారి ఆధ్వర్యంలో యాగశాల నిర్వాహకులు రోహిత్ ఉపాధ్యాయ నేతృత్వంలో ఈ చండీ హవన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.  ఆరోగ్య సమస్యలు తొలగిపోవాలని చండీ మాతను ప్రార్థిస్తూ ఈ చండీ హవనాన్ని నిర్వహించడం జరిగిందని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు వెంకట్ సాయి తేజ, వరికోలు సాయి శీనమ్మ , నాగమణి ,తుమ్మ శ్రీనివాస్, దేవులపల్లి సదానందం, పాక పవన్ తదితరులు పాల్గొనగా దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, అరుణ్ రెడ్డి, శ్రీనివాస రావు, పద్మ , అర్చక బృందం ఆనంద్ కుమార్ త్రిపాటి, మనోజ్ త్రిపాటి, తదితరులు పాల్గొని హవన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హెూమ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, మహా ఆశీర్వచనం, అన్నపూర్ణ భవనం లో అన్నదానాన్ని నిర్వహించారు ప్రతి మాస శివరాత్రి రోజున ఈ చండీ హెూమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

### బోనాల పండుగతో నిరసన

### ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన

### సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్ ఉద్యోగులు





మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ సమ్మెలో భాగంగా మానుకోటలోని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించి నారు పోతరాజు వేషధారణ సిఆర్పి వీరస్వామి మాతంగి వేషధారణ ఐఆర్పి అనిల్ కుమార్ సమగ్ర శిక్ష అభియాన్ రెగ్యులర్ చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనస్సు మార్చి నా వైపు చూడాలని మిమ్మల్ని రెగ్యులర్ చేయమని దీవించాలని వేడుకోవడం జరిగింది గత గత 20 రోజులుగా జరుగుతున్న సమ్మెలో భాగంగా రకరకాల వినూత్నమైన కార్యక్రమాలు చేస్తూ మా నిరసన తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా ముఖ్యమంత్రి మమ్మల్ని గుర్తించి మీరు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు 16 కేజీబీవీ ప్రత్యేక అధికారములు మరియు వివిధ విభాగాల ఉద్యోగులు సింగర్ రాజశ్రీ పాల్గొన్నారు

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



### ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### గతంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### బలాస్టి రమేష్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, వారి సమస్యలు పరిష్కరించకపోగా జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను కేజీబీవీ పాఠశాలలో తాత్కాలికంగా సర్దుబాటు చేయాలని చూస్తుందని అన్నారు. ఇలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాకపోగా జిల్లా పరిషత్ పాఠశాలల నిర్వహణలో కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్ ఎస్ సి, ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న సందర్భంలో ప్రభుత్వం తీసుకునే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అటు కేజీబీవీ, ఇటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నష్టం జరుగుతుందని వివరించారు.ప్రభుత్వం ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేసి, వారిని భయపెట్టే విధంగా చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వెంటనే ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారు విధుల్లో చేరేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, బి రాజు వివిధ మండలాల బాధ్యులు సజ్జనము విద్యాసాగర్, వై యాకయ్య, ఏ గోవర్ధన్, కోడెం శ్రీనివాస్, గోనె కార్తీక్, విఎండి రఫీక్, చెన్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి హాస్పిటల్ మెగా ఆరోగ్య శిబిరం





మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఒకటో వార్డులో కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మైత్రి హాస్పిటల్ వారి మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో ఈదుల పూస పెల్లి లక్ష్మి పురం వేమునూరు గ్రామాల నుండి ప్రజలు రాగా డాక్టర్ జి బాలు నాయక్ ఎమ్ డి జనరల్ ఫిజిషియన్ మరియు డా: ఫైసల్ ఎమ్ ఎస్ ఆర్థో ట్రామా అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి పిల్లల వైద్య నిపుణులుహాజరై సుమారు 800 మంది నిరుపేదలు క్యాంపు కు హాజరై రోగ నిర్ధారణ పరీక్షలు అనగా బిపి షుగర్ అస్తమా లాంటి పరీక్షలు చేసి అవసరానికి అనుగుణంగా నెల రోజులకు సరిపడా మందులు ఉచితంగా అందచేయడం జరిగింది మైత్రి మల్టీ స్పెషలిటీ వారి ఆరోగ్య శిబిర సేవలు సద్వినియోగం చేసుకున్నారు ఈ సందర్భంగా మైత్రి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ మా మైత్రి హాస్పిటల్ లో అదునాతన సౌకర్యాలతో కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ఫైసల్ మాట్లాడుతూ తీవ్రంగా మోకాళ్ళ నొప్పులతో బాధ పడేవారు ఇంజక్షన్స్ తో తగ్గించవచ్చని మోకాళ్ళ చిప్ప మార్పిడి మరియు అరుగుదల గుజ్జు పెరగడం తగ్గడం లాంటి అన్నింటిని కాళ్ళు చేతులు విరిగిన వారికి మరియు ప్రమాదం లో గాయపడిన వారికి రాడ్స్ వేసి మెరుగైన చికిత్స అందిస్తున్నామ్మని మా హిస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వినయ్ గౌడ్ వీరన్న గోవర్ధన్ విక్రమ్ నాగన్న ప్రభాకర్ రియాజ్,బాబీ, రమేష్, ,ఫారుక్, మరియు మైత్రి హాస్పిటల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితం

### మెడికల్ బిల్లులపై అధిక డబ్బులు వసూలు,

### జిఎస్టి బిల్లుల అవకతవకలపై

### శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు బంద్

### తూ తూ మంత్రంగా వ్యవహరించి చేతులు దులుపుకొని

### తమ చేతులు నింపుకున్న

### డిఎం హెచ్ ఓ మరియు డ్రగ్స్ ఇన్స్పెక్టర్

### జిల్లా స్థాయి అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడి

### మీడియాకు మరియు జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కు

### వెల్లడించని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్

### గిరిజన డాక్టర్లకు ఒక న్యాయం అగ్ర కులానికి చెందిన

### డాక్టర్లకు ఒక న్యాయమా

### అగ్రవర్ణాల డాక్టర్లకు, వాటి యజమాన్యానికి

### కొమ్ముకాస్తున్న జిల్లా స్థాయి ఆరోగ్య శాఖ అధికారులు

### జిల్లా డీఎంహెచ్ఓ ఆఫీస్ ముట్టడి

### బోడ రమేష్ నాయక్

### లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం స్థానిక ఎమ్మార్వో సెంటర్ వద్ద ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ మరియు మెడికల్ స్టోర్ లలో అధిక డబ్బులు వసూళ్లకు పాల్పడ్డ డాక్టర్ అర్జున్ రెడ్డి మరియు మెడికల్ షాప్ యాజమాన్యం ల పైన రాష్ట్ర హెల్త్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోగా విచారణ అనంతరం అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు బంద్ చేయడం జరిగింది. ఈ విషయంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తూతు మంత్రంగా వ్యవహరించి కేవలం రెండు రోజులు మాత్రమే బంద్ చేశారని అన్నారు. ఇది కేవలం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితమే అన్నారు. ఇంత జరిగినా కూడా మానుకోట డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కనీసం మీడియాకు వెల్లడించకుండా అదేవిధంగా జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కు కూడా తెలియపరచలేదు. ఇందులో ఉన్న ఆంతర్యం ఏంటి. మెడికల్ షాపు యాజమాన్యం దగ్గర ఎంత వసూలు చేశారు అని డిమాండ్ చేశారు.

గిరిజన డాక్టర్ కు ఒక న్యాయం అగ్రకుల డాక్టర్లకు ఒక న్యాయమా ఇదే మానుకోట జిల్లా కేంద్రంలో గిరిజన లంబాడి కులానికి చెందిన డాక్టర్ కేవలం రెండు రూపాయలు అధికంగా వసూలు చేసినందుకు అతనికి సంబంధించిన హాస్పిటల్ ను ఆరు రోజులు సీజ్ చేయడం జరిగింది. కానీ అగ్ర కులానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డాక్టర్ అర్జున్ రెడ్డి మరియు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ వాటి యాజమాన్యం 300 రూపాయలు అదనంగా



వసూళ్లకు పాల్పడ్డా కూడా వారి వద్ద నుండి అవినీతి అక్రమాలకు పాల్పడి లంచం తీసుకుని కేవలం శ్రీవెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు మాత్రమే బంద్ చేసి చేతులు దులుపుకొని వారి చేతులు నింపుకున్నారు. ఈ విధంగా ఎటువంటి పర్యవేక్షణలు చేయకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, లంచాలకు అలవాటు పడి డబ్బు ఇచ్చినోడికి ఒక న్యాయం, డబ్బులు ఇవ్వని వాడికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్న జిల్లా డిఎంహెచ్ ఓ మరియు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ లపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ డాక్టర్ అర్జున్ రెడ్డి మరియు వాటి యాజమాన్యం 300 రూపాయలు అధికంగా డబ్బులు వసూళ్లకు పాల్పడినందుకు ఆ హాస్పిటల్ ను ఒక సంవత్సరం పాటు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని మరియు డీఎం హెచ్ ఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.